**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ **సారథి**

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 16-10-2025 | సంపుటి: 11 | సంచిక: 244 | పేజీలు: 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఏపీ పర్యటనపై ప్రధాని మోదీ తెలుగులో ఆసక్తికర ట్వీట్



కర్నూలు, అక్టోబరు15: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో రేపు(గురువారం) పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ.

**పలు అభివృద్ధి పనులకి ప్రధాని మోదీ శంకుస్థాపన**

ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు(అక్టోబర్ 16)వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ పెట్టారు.

# మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు**

**ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్**

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యటను విజయం చేయాలని పిలుపు**

అమరావతి,అక్టోబర్15: ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు



చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు.

# ప్రధాని పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పోలీస్ అధికారులకు డిజిపి హరీష్ గుప్తా ఆదేశాలు**

కర్నూలు,అక్టోబర్15: ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# బుల్డోజర్లతో విధ్వంసమే కాదు.. మంచి పనీ చేయొచ్చు

అమరావతి, అక్టోబర్ 15: మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ ఈరోజు (బుధవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి.ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా




హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మీ గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు.

**యువతను ఆదుకునే దిశగా..: కంభంపాటి**

రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మీ గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మీ గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.

# కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే ..

**కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన అభివృద్ధి**

**కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర భేటీ**

విజయవాడ,అక్టోబర్15: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైకాపా నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే జరగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అన్ని మద్యం దుకాణాల వద్ద లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా తనిఖీ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించి.. ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.జగన్ జే బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశారని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే.. వైకాపా దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం కేసులో నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు జైల్లో ఉండగా.. జోగి రమేశ్ పేరు చెబుతాడని ఎలా తెలుసని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. జోగి రమేశ్ తన సొంత సామాజికవర్గం వారి దగ్గర డబ్బులు తీసుకుని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పించాడని ఆరోపించారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీనియర్ నేత నెట్టెం రఘురాం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# 57 మందితో జేడీయూ తొలి జాబితా



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూ బుధవారంనాడు ప్రకటించింది. 57 మంది అభ్యర్థులతో ఈ జాబితా విడుదలైంది. సానాబార్సా నుంచి రత్నేష్ సదా, మోర్వా నుంచి విద్యాసాగర్ నిషద్, ఎక్మా నుంచి ధుమాల్ సింగ్, రాజ్‌గిర్ నుంచి కౌశల్ కిషోర్ వంటి ప్రముఖులు బరిలో ఉన్నారు. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలకు కూడా టిక్కెట్ లభించింది.కేబినెట్ మంత్రి విజయ్ కుమార్ చౌదరి (సరై రంజన్), నరేంద్ర నారాయణ్ (ఆలంనగర్), నిరంజన్ కుమార్ మెహజా (బిహారిగంజ్), రమేష్ రిషి దేవ్ (సింఘేశ్వర్), కవితా సాహ (మధేపుర), గందేశ్వర్ షా (మహిషి), అతిరేక్ కుమార్ (కుషేశ్వర్‌స్థాన్) పోటీలో ఉన్నారు. ఇతర ప్రముఖుల్లో అనంత్ కుమార్ సింగ్ (మోకామ), శ్యామ్ రజక్ (ఫుల్వారి), మదన్ సాహ్ని (బహదూర్‌పూర్), శ్రీ భగవాన్ సింగ్ కుష్వాహ (జగదీష్‌పూర్), కోమల్ సింగ్ (గైఘాట్) ఉన్నారు. ఈసారి టిక్కెట్ల కేటాయింపుల్లో పలు నియోజకవర్గాల్లో మార్పులు కూడా చోటు చేసుకున్నాయి. అమన్ భూషణ్ హజారి టిక్కెట్ కేన్సిల్ చేసి కుష్వేశ్వర్‌స్థాన్ నుంచి అతిరేక్ కుమార్‌కు సీటు ఇచ్చారు. బార్ బిఘ నుంచి సుదర్శన్ టిక్కెట్‌ను ఉపసంహరించుకున్నారు. ఆ స్థానంలో ఎవరు పోటీ చేస్తారనేది అధికారికంగా ఇంకా ప్రకటించ లేదు. టిక్కెట్ల కేటాయింపుల్లో పార్టీ నేతల్లో అసంతృప్తులు సైతం వ్యక్తమవుతున్నాయి. ఎన్డీయే కూటమిలో పెరుగుతున్న ఉద్రిక్తతలను ఈ పరిణామాలు సూచిస్తున్నాయని చెబుతున్నారు.ఎన్డీయే కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, జేడీయూ చెరో 101 స్థానాల్లో పోటీ చేస్తుండగా, లోక్ జన్‌శక్తి (రామ్ విలాస్) 29 చోట్ల, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎం చెరో 6 చోట్ల పోటీ చేస్తున్నాయి. నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# అక్షరమే ఆయుధంగా... నిజాయితీకి నిలువెత్తు నమూనా ఏబీఎన్–ఆంధ్రజ్యోతి: లోకేష్

అమరావతి, అక్టోబరు15 : సంస్థల వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం వేదికగా ట్వీట్ పెట్టారు మంత్రి నారా లోకేష్.



**దమ్మున్న ఛానల్..**'అక్షరమే ఆయుధంగా, సమాజ హితమే లక్ష్యంగా వేమూరి రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో వెలిగించిన ఆంధ్రజ్యోతి దినదిన ప్రవర్ధమానమై 23 ఏళ్లు, నిజాన్ని నిర్భీతిగా చూపించడంలో దమ్మున్న ఛానల్‌గా పేరుగాంచిన ఏబీఎన్ ప్రారంభమై 16 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. హృదయాలను కదిలించే మానవీయ కథనాలు, అవినీతిపరుల పాలిట సింహ స్వప్నం లాంటి పరిశోధనాత్మక కథనాలు, నిక్కచ్చి రాజకీయ విశ్లేషణలతో తెలుగు వీక్షకులకు అభిమాన పత్రికగా ఆంధ్రజ్యోతి, ఇష్టపడే ఛానల్‌గా ఏబీఎన్ నిలిచాయి. వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు' అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

**అనంతపూర్ జిల్లా నూతన పరిశ్రమలపై ఆసక్తికర ట్వీట్..**మరోవైపు.. అనంతపూర్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబోయే పరిశ్రమల గురించి మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ఏ అంటే అనంతపూర్... అనంతపూర్ అంటే ఏరో స్పేస్, ఆటో మోటివ్ అంటూ హ్యాష్ ట్యాగ్ అనంతపూర్, హ్యాష్ ట్యాగ్ ఎంగేస్ట్ స్టేట్ హైయస్ట్ ఇన్వెస్ట్‌మెంట్' అంటూ ట్వీట్ పెట్టారు.

**ఉత్సాహంగా ఉన్నాం..**అనంతపూర్ పేరుపైన విమానం ఎగిరే ఫొటోతో మంత్రి నారా లోకేష్ ట్వీట్ పెట్టారు. రేమాండ్ గ్రూప్ ఏపీలో ఏరో స్పేస్, ఆటో మోటివ్ తయారీలో రూ.1000 కోట్ల పెట్టుబడులనే వార్తలని ట్వీట్ పెట్టారు లోకేష్. ఏపీ ప్రభుత్వం రూ.700 కోట్ల సబ్సిడీలుగా నూతన పారిశ్రామిక, ఏరో స్పేస్ పాలసీ ప్రకటనతో ఉత్సాహంగా ఉన్నామని తెలిపారు. ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ట్వీట్ పెట్టారు మంత్రి. సత్యసాయి జిల్లాలో ఈ ట్విన్ ప్రాజెక్టుల ద్వారా 5,400 ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని పోస్టులో మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

గురువారం 16-10-2025

## ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను ? నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్దామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమిర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుంటుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో 2002 నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. 2002లో కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీ నాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి వెళ్లాడన్న ప్రియాంక్. అయితే ఈ పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి అప్పటి పోలీస్ కమిషనర్ సాంగ్లియానాతో కలిసి ఆరెస్సెస్ క్యాంప్ సైట్ దగ్గరికి వెళ్లారని పోస్ట్ పెట్టారు.

# ఉత్తరభారతంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రముఖులు

ముంబై, అక్టోబరు 15,భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ 2లో ఉంటున్నారు. ఇక టాప్ 10లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ఉత్తరాది పారిశ్రామిక ప్రముఖులు అగ్రస్థానాల్లో ఉన్నారు. ఇంధన,ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్టీల్, టెలికామ్ వంటి రంగాల్లో ఈ వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ ముగ్గురు వ్యాపారులు కలిపి లక్షల కోట్లు విలువ చేసే సంపదను నిర్వహిస్తున్నారు. బిలియనీర్ జాబితాలో మూడో స్థానంలో సావిత్రి జిందాల్, నాలుగో స్థానంలో సునీల్ మిట్టల్, ఐదో స్థానంలో శివ్ నాదార్ వంటి ప్రముఖులు ఉన్నారు.సంపన్నుల జాబితాలో దక్షిణ భారత వ్యాపారులు ఒకరిద్దరే ఉంటున్నారు. టాప్ 20 స్థానాల్లో ఒక్క దక్షిణ భారతీయుడు కూడా లేడు. దీనికి కారణాలు పరిశ్రమలు పరిమితి, పెట్టుబడి వాతావరణం, వ్యవహార సరళి భిన్నత్వం. ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక, ఇంధన రంగాలు ఉత్తరాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాది బ్రాండ్‌లు ఐటీ, మెడికల్, వినోద రంగాల్లో విజయవంతమవుతున్నప్పటికీ, విస్తృత ఆర్థిక శక్తి నిలిచేందుకు పెద్ద పారిశ్రామిక పెట్టుబడులు తక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది.అయితే ఐటీ హబ్స్, స్టార్టప్‌లు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో దక్షిణాది వ్యాపారులు పెద్ద పురోభాగాన్ని తీసుకున్నారు. కొత్త ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, సాంకేతిక రంగాల్లో వేగంగా ప్రగతిని సాధిస్తున్నారు. ఈ రంగాల్లో పెరుగుదలతో సమీప భవిష్యత్తులో వారి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.ఉత్తర భారత దేశం ఒక వైపు అగ్రి?ఇండస్ట్రీ, ఎనర్జీ,ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో గొప్ప నిపుణత కలిగి ఉంది. కొన్ని రాష్ట్రాలు (ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్) భారీ పారిశ్రామిక కేంద్రాలు. రిలయన్స్, అద్దానీ గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. టెలికామ్యునికేషన్, బటాయిల్, స్టీల్, మైనింగ్ రంగాలు ఉత్తరాదిలో బలంగా ఉన్నాయి.పశ్చిమ భారత ప్రాంతాలు (గుజరాత్, మహారాష్ట్ర) వినియోగ వస్త్రాలు, రసాయనాలు, ఆటోమోటివ్, పవర్ ఉత్పత్తి రంగాల్లో ఆశ్చర్యకరమైన అభివద్ధి సాధించాయి. గుజరాత్ వాణిజ్య కేంద్రం, మహారాష్ట్ర ముంబై ఫైనాన్షియల్ హబ్‌గా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానం దక్కించుకున్నాయి.ఇస్టర్డ్ ప్రాంతం (పశ్చిమ బెంగాల్, ఒడిశా, భువనేశ్వర్) ఇంధన, సహజ వనరుల సేకరణ, తైవతి ప్రాసెసింగ్ రంగాల్లో విశేష ప్రగతి సాధించి, భారతదేశ ఆర్థిక విస్తృతిని విస్తరించడంలో సహకరిస్తుంది. ఇక్కడ పారిశ్రామిక సంస్థల పునఃసంస్కరణలు, ఆధునిక దిగుమతులు ప్రాప్తి చెందుతున్నాయి.భారత

ఆర్థిక రంగం వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాలు అధివతులుగా నిలున్నా, దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఉత్తరాది పరిశ్రమలు, పశ్చిమాది వాణిజ్యం, దక్షిణాది సాంకేతికత, ఇటీవలి స్టార్టప్ సంస్కృతులు భారత ఆర్థిక వృద్ధికి భాగస్వామ్యమవుతున్నాయి. 2025లో భారతదేశపు ధనవంతుల సంపద మొత్తం 1 ట్రిలియన్ డాలర్ల చుట్టూ ఉండగా, గత సంవత్సరం తో పోలిస్తే 9% తక్కువగా నమోదైంది. ఈ తగ్గుదల స్టాక్ మార్కెట్ చిరకాల ఒత్తిళ్లు కారణంగా కలిగింది. ఐటీ, ఇంధన, వాణిజ్య రంగాల్లో రూపాయిలో మిశ్రమ ప్రభావాలు కనిపిస్తున్నాయి.

# తేజస్వి యాదవ్ కు కష్టకాలమేనా

పాట్నా, అక్టోబరు 15, త్వరలోనే బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జెడి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ తప్పులను ఎక్కడికక్కడ ఎండగడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తాను ముఖ్యమంత్రి అవుతానని తేజస్వి ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. పైగా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రీదేవి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం తేజస్వి యాదవ్ కు కలిసి వస్తుందని అక్కడ మీడియా ప్రచారం చేస్తోంది.ఇన్ని సానుకూల అంశాలు ఉన్న నేపథ్యంలో తేజస్వి యాదవ్ కు ఒక్కసారిగా షాక్ తగిలింది. అతడి తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఏకంగా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఐ ఆర్ సి టి సి స్కాం జరిగింది.



ఆ స్కాంలో లాలు కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. అదే కాదు విచారణకు ఖచ్చితంగా హాజరు కావాల్సిందేనని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. దీంతో లాలూ ప్రసాద్ యాదవ్ వీల్ చైర్ లోనే విచారణకు హాజరయ్యారు.ఎన్నికల ముందు ఇలా జరగడంతో ఆర్జెడిలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆ పార్టీకి ఈ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఆయన ఒకటి అనుకుంటే.. ఢిల్లీ కోర్టు మరొకటి చేసింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఒకసారిగా నిర్వేదంలో పడిపోయారు..ఆర్జెడి నాయకులు ఐఆర్సిటిసి స్కాం విషయంలో మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు. రాజకీయంగా తమను దెబ్బ కొట్టడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని.. దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నదని ఆర్జెడి నేతలు ఆరోపిస్తున్నారు. తేజస్వి యాదవ్ కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.. మరోవైపు బిజెపి నేతలు ఈ వ్యవహారంపై స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని.. ఇందులో రాజకీయ కుట్రలకు ఎటువంటి అవకాశం లేదని చెబుతున్నారు. విచారణలో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేస్తున్నారు. కుంభకోణాలకు పాల్పడిన పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని వారు అంటున్నారు. మరోవైపు ఐఆర్సిటిసి స్కాం విషయంలో ఏవైనా సంచలన నిజాలు కనుక బయటికి వస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఆర్ జె డి కి ఉండదని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్ తో పేపర్ కరెక్షన్

హైదరాబాద్, అక్టోబరు 15,పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివరాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు.ఇందుకోసం లిలిలి.ఐతీజీటవఎవ.జీతి.ఇనీఏ అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా ‘గ్రేడ్ మీ ఏఐ’ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది.శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో ‘గ్రేడ్ మీ ఏఐ’ ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగింది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ యాజమాన్యం అంటుంది.అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారథ్యంలో అర్వాంచ్ అనే కంపెనీ పేరుతో ‘గ్రేడ్ మీ ఏఐ’ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చంటున్నారు. ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. భారతదేశంలో కూడా ‘గ్రేడ్ మీ ఏఐ’ను విస్తరిస్తున్నట్లు శ్రీగాయత్రి హైస్కూల్ ప్రతినిధులు తెలిపారు

# జూబ్లీహిల్స్ లో మాస్ నామినేషన్స్...

హైదరాబాద్, అక్టోబరు 15, విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహా నగరానికి మరో మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, జగదేవపూర్, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఆరు ప్యాకేజీల్లో 161 కిలోమీటర్ల మేర సాగనుంది. దక్షిణ భాగం చౌటుప్పల్ నుంచి ఆమనగల్, షాద్‌నగర్, చేవెళ్ల మీదుగా సంగారెడ్డి వరకు (189 కిలోమీటర్లు) నిర్మాణం కానుంది. ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి 340 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం కానుంది.రీజినల్ రింగు రోడ్డు నిర్మాణంతో భూములను కోల్పోతున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌ను మార్చడంతో పాటు నష్టపరిహారాన్ని కూడా పెంచాలని డిమాండ్‌తో ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు ఆందోళన బాట పట్టారు. ముఖ్యంగా..రింగు రోడ్డు అలైన్‌మెంట్‌ను ప్రస్తుత ఓఆర్ఆర్ నుంచి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోకి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు తాము తరతరాల నుంచి సాగు చేసుకుంటున్న భూముల, ఇళ్లను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలైన్మెంట్‌కు సంబంధించిన ఇటీవల హెచ్ఎండిఏ విడుదల చేసిన నోటిఫికేషన్‌పై రైతుల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ కార్యాలయం ఎదుట బాధిత రైతులు ఆందోళనలు కూడా చేశారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల స్వీకరణ 13వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. రాష్ట్రానికి ఖీఖీఖీ లైఫ్‌లైన్ కానుందని ప్రభుత్వం అంటుండగా, బాధిత రైతులు మాత్రం తమ డెత్‌లైన్‌గా భావిస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో.. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చడంతో పాటు నష్టపరిహారాన్ని కూడా పెంచుతామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై బాధిత రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రీజినల్ రింగు రోడ్డు పరిధిలోని అన్ని గ్రామాల్లో జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భూనిర్వాసితులంతా పెద్ద ఎత్తున నామినేషన్లు వేసి తమ నిరసనను తెలియజేయాలని ప్రణాళికలు రూపొందించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో బాధిత రైతులు తమ వ్యూహాన్ని మార్చుకున్నారట. తమ వాణినీ బలంగా వినిపించేందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను వేదికగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఈ ఉప ఎన్నికల్లో భూనిర్వాసితులు నామినేషన్లు వేయడం ద్వారా తమ సమస్య తీవ్రతను రాష్ట్ర,జాతీయ స్థాయి దృష్టికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# కవితది ఉద్యమ పార్టీయేనా..



హైదరాబాద్, అక్టోబరు 15, కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో భవిష్యత్ కార్యాచరణపై ఆమె తన సన్నిహితులతో చర్చించినట్లు తెలిసింది. తనను బీఆర్ఎస్ లోకి తిరిగి తీసుకోవాలని ప్రయత్నించినా తాను చేరబోనని ప్రకటించిన కవిత ప్రస్తుతం పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే ఉన్నారు. ఇప్పుడు తెలంగాణ జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమించుకుంటూ వెళుతును?నారు. . జిల్లాల వారీగా క్షేత్రస్థాయిలో క్యాడర్ ను రెడీ చేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోటీకి కూడా దూరంగా ఉన్నట్లు కనపడుతుంది.తెలంగాణ జాగృతిలో ముఖ్యమైన నాయకులు ఎన్నికల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి పోటీ చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవవచ్చని వారు అంచనా వేసుకుని కవిత వెంట తిరుగుతున్నారు. అదే సమయంలో తెలంగాణ జాగృతి సంస్థలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తుండటంతో కవిత లక్ష్యం వేరేలా ఉందా? అన్న సందేహం తలెత్తుతుంది. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానని కవిత చెబుతున్నప్పటికీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కోసం తాను పని చేస్తానని కల్వకుంట్ల కవిత పదే పదే ప్రకటించుకుంటున్నారు. అయితే తెలంగాణ జాగృతి సంస్థను కేవలం ఉద్యమ సంస్థగానే ఉంచుతారా? రాజకీయ పార్టీగా ప్రకటిస్తారా? అన్న చర్చ వారి అనుచరుల్లో ప్రారంభమయింది. ఇప్పటి వరకూ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేస్తున్నారే తప్పించి బీఆర్ఎస్ నాయకత్వంపై మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. అలాగని గత కొద్ది రోజుల నుంచి హరీశ్ రావు, సంతోష్ రావు వంటి వారిపై కూడా విమర్శలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని కల్వకుంట్ల కవితకు తిరిగి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి పిలుపు వచ్చే అవకాశముందని అంటున్నారు. రాజకీయ పార్టీగా ప్రకటించి ఉంటే కల్వకుంట్ల కవితపై కొంత నమ్మకం ఉండేదని, అలా కాకుండా ఇంకా ఉద్యమ సంస్థగానే ఉంచడంతో బీఆర్ఎస్ వ్యూహంలో భాగంగానే జరుగుతుందా? అన్న అనుమానాలు మాత్రం అందరిలోనూ కలుగుతున్నాయి.

# కొత్త ఇంచార్జీ రచ్చ

నల్గొండ, అక్టోబరు 15, కాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తర్వాత సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. ఆఅఅ అధ్యక్ష ఎన్నికల కోసం ంఎఅఅ పరిశీలకులు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని కోరుతూ రెండు రోజుల క్రితం గాంధీభవన్‌లో ఆయన అనుచరులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఇటీవల రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అయితే సర్వోత్తమ్ రెడ్డి వర్గానికి పోటీగా పటేల్ రమేష్ రెడ్డి అనుచరుల గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో చివరి నిముషం వరకు సూర్యాపేట టికెట్ కోసం ప్రయత్నించినా పటేల్ రమేష్ రెడ్డికి దక్కలేదు. ఆయన స్థానంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ దక్కినా ఆయన గెలవలేకపోయారు. రెండుసార్లు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను త్యాగం చేసిన.. పటేల్ రమేష్ రెడ్డికి ఇన్‌చార్జ్ ఇవ్వాలని అనుచరులు గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ఎవరిని నియమిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

# నేడు ప్రపంచ ఆహార దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ ఆహార దినోత్సవంను ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తం అక్టోబరు 16 తేదిన జరుపుకుంటారు. దీనికి కారణం 1945 సంవత్సరం అక్టోబరు 16వ తేదిన ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థను ఆంగ్లంలో ఎఫ్ఏఓ ఎఫ్ఏఓ అంటారు. ఎఫ్ఏఓ అనగా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమంతో సహా ఆహార భద్రతకు సంబంధించిన అనేక ఇతర సంస్థలు విస్తృతంగా జరుపుకుంటున్నాయి. ఈ ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని మొదటిసారి 1981 లో జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఆహార భద్రతకు సంబంధించిన ఒక్కో సందేశాన్నిస్తున్నారు.మనిషి ప్రాథమిక అవసరాల్లో అతిముఖ్యమైనది ఆహారము . రుచులు , రకాల్ని పక్కనపెడితె తిండిలేనిదే మనుగడ అనేది ఉండదు . ఆహారలేమితో అనేక రకాల జబ్బులు తప్పవు.ఐరాస ఆహర-వ్యవసాయక సంస్థ (ఎఫ్ఎఓ) వ్యవస్థాపక దినమైన 1945 అక్టోబరు 16 వతేదీని ప్రతి యేటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినది . దీనిని మొదటి సారి 1981 లో జరుపుకున్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం నవంబర్ 1979లో జరిగిన సంస్థ యొక్క 20వ జనరల్ కాన్ఫరెన్స్‌లో ఎఫ్ఏఓ యొక్క సభ్య దేశాలచే స్థాపించబడింది. మాజీ హంగేరియన్ వ్యవసాయం మరియు ఆహార మంత్రి డాక్టర్ పాల్ రోమానీ నేతృత్వంలోని హంగేరియన్ ప్రతినిధి బృందం 20వ సెషన్‌లో క్రియాశీల పాత్ర పోషించింది. ఎఫ్ఏఓ కాన్ఫరెన్స్ మరియు డబ్ల్యూఎఫ్డి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఆలోచనను సూచించింది. పేదరికం మరియు ఆకలి వెనుక ఉన్న సమస్యలపై అవగాహన పెంచడం ద్వారా 150 కంటే ఎక్కువ దేశాలలో ఇది ప్రతి సంవత్సరం గమనించబడింది. 1981 నుండి, ప్రపంచ ఆహార దినోత్సవం చర్యకు అవసరమైన ప్రాంతాలను హైలైట్ చేయడానికి మరియు సాధారణ దృష్టిని అందించడానికి ప్రతి సంవత్సరం విభిన్న థీమ్‌ను స్వీకరించింది. ఎఫ్ఏఓ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడానికి మరియు ప్రచారం చేయడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవ పతకాలను జారీ చేసింది.చాలా ఇతివృత్తాలు వ్యవసాయం చుట్టూ తిరుగుతాయి ఎందుకంటే వ్యవసాయంలో పెట్టుబడి మాత్రమే - విద్య మరియు ఆరోగ్యానికి మద్దతుతో - ఈ పరిస్థితిని మలుపు తిప్పుతుంది. ఆ పెట్టుబడిలో ఎక్కువ భాగం ప్రైవేట్ రంగం నుండి రావాలి , ప్రభుత్వ పెట్టుబడి కీలక పాత్ర పోషిస్తుంది, ప్రత్యేకించి ప్రైవేట్ పెట్టుబడిపై దాని సులభతరం మరియు ఉత్తేజపరిచే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని.అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలలో చోదక శక్తిగా వ్యవసాయానికి




ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఈ కీలక రంగం పెట్టుబడికి తరచుగా కొరతగా ఉంది. ప్రత్యేకించి, వ్యవసాయానికి విదేశీ సహాయం గత 20 సంవత్సరాలలో గణనీయమైన క్షీణతను చూపించింది. 1981: ఆహారానికి మొదటి స్థానం1982: ఆహారం మొదట వస్తుంది,1983: ఆహార భద్రత,1984: వ్యవసాయంలో మహిళలు,1985: గ్రామీణ పేదరికం,1986: మత్స్యకారులు మరియు మత్స్యకార సంఘాలు,1987: చిన్న రైతులు,1988: గ్రామీణ యువత,1989: ఆహారం మరియు పర్యావరణం,1990: భవిష్యత్తు కోసం ఆహారం,1991: జీవితానికి చెట్లు,1992: ఆహారం మరియు పోషణ,1993: ప్రకృతి వైవిధ్యాన్ని పెంపొందించడం,1994: జీవానికి నీరు,1995: అందరికీ ఆహారం,1996: ఆకలి మరియు పోషకాహార లోపంతో పోరాటం,1997: ఆహార భద్రతలో పెట్టుబడి,1998: మహిళలు ప్రపంచాన్ని పోషించారు, 1999: ఆకలికి వ్యతిరేకంగా యువత, 2000: ఆకలి నుండి విముక్తి పొందిన సహస్రాబ్ది, 2001: పేదరికాన్ని తగ్గించడానికి ఆకలితో పోరాడండి, 2002: నీరు: ఆహార భద్రతకు మూలం, 2003: ఆకలికి వ్యతిరేకంగా అంతర్జాతీయ కూటమి కోసం కలిసి పని చేయడం, 2004: ఆహార భద్రత కోసం జీవవైవిధ్యం, 2005: వ్యవసాయం మరియు సాంస్కృతిక సంభాషణ, 2006: ఆహార భద్రత కోసం వ్యవసాయంలో పెట్టుబడి, 2007: ఆహార హక్కు, 2008: ప్రపంచ ఆహార భద్రత: వాతావరణ మార్పు మరియు బయోఎనర్జీ యొక్క సవాళ్లు, 2009: సంక్షోభ సమయాల్లో ఆహార భద్రతను సాధించడం, 2010: ఆకలికి వ్యతిరేకంగా యునైటెడ్, 2011: ఆహార ధరలు - సంక్షోభం నుండి స్థిరత్వం వరకు, 2012: వ్యవసాయ సహకార సంఘాలు - ప్రపంచానికి ఆహారం అందించడంలో కీలకం, 2013: ఆహార భద్రత మరియు పోషణ కోసం సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్, 2014: కుటుంబ వ్యవసాయం : "ప్రపంచానికి ఆహారం ఇవ్వడం, భూమిని చూసుకోవడం,2015: "సామాజిక రక్షణ మరియు వ్యవసాయం: గ్రామీణ పేదరికం యొక్క చక్రాన్ని విచ్ఛిన్నం చేయడం ", 2016: వాతావరణ మార్పు : "వాతావరణం మారుతోంది. ఆహారం మరియు వ్యవసాయం కూడా తప్పనిసరి'', 2017: వలసల భవిష్యత్తును మార్చండి . ఆహార భద్రత మరియు గ్రామీణాభివృద్ధిలో పెట్టుబడి పెట్టండి, 2018: "మన చర్యలు మన భవిష్యత్తు, 2030 నాటికి ప్రపంచ ఆకలిని అంతం చేయడం సాధ్యం", 2019: "మా చర్యలు మా భవిష్యత్తు, జీరో హంగర్ వరల్డ్ కోసం ఆరోగ్యకరమైన ఆహారం", 2020: "ఎదుగు, పోషణ, నిలకడ. కలిసి", 2021: "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఇప్పుడు సురక్షితమైన ఆహారం'', 2022: "ఎవరినీ వదిలిపెట్టవద్దు", 2023: "నీరు ప్రాణం, నీరు ఆహారం" ,2024 "మెరుగైన జీవితం మరియు భవిష్యత్తు కోసం ఆహార హక్కు",2025 ప్రపంచ ఆహార దినోత్సవం యొక్క థీమ్ ''మంచి ఆహారం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలుపుదాం"అప్పటి నుంచి క్రమం తప్ప కుండా ప్రతి సంవత్సరం ఒక్కో సందేశాన్ని ఇది ముందుకు తెస్తుం ది.150కి పైగా_ యి. ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఈవెంట్‌ల ఉదాహ రణలు జాబితా చేయబడ్డాయి.19 45లో ఐక్యరాజ్యసమితి యొక్క ఎఫ్ఏఓ స్థాపించబడిన తేదీని పురస్కరించుకుని ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది భారతదేశంలో కూడా అనుసరించబడుతుంది.

# వేములవాడ ప్రణాళికలో గందరగోళం

కరీంనగర్, అక్టోబరు 15, తెలంగాణలో దేవాలయాల పునర్నిర్మాణం అంటేనే రాజకీయాలు, భక్తుల మనో భావాలు ముడిపడి ఉంటాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్.. యాదగిరిగుట్టను యాదాద్రిగా పునర్నిర్మించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అన్నింటిని ప్రణాళికాబద్ధంగా అధిగమిస్తూ ముందుకు సాగారు. చివరకు పూర్తి చేశారు. అయితే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ ఆలయ అభివృద్ధికి పూనుకున్నాడు. కానీ యాదగిరి తరహాల్లో కాకుండా అడ్డదిడ్డంగా సాగుతున్నాయి. దీంతో మంచి పేరు వస్తుందనుకున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే ఆటంకాలు తప్పడం లేదు.బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) హయాంలో యాదగిరిగుట్టను దాదాపు రూ.1,600 కోట్లతో అభివృద్ధి చేశాడు. మొత్తం రూపురేఖలే మార్చేశాడు. అథారిటీ ఏర్పాటు చేసి, తన ఆధీనంలోనే పనులు జరిగేలా చూశాడు. గుట్ట కింద పుష్కరిణి, కల్యాణమండపాలు, విల్లాలు లాంటివి కట్టి ఆధునికంగా తీర్చిదిద్దాడు. ముఖ్యంగా బాలాలయం నిర్మించి, విగ్రహాలను తరలించి, పూజలు ఆగకుండా పునర్నిర్మాణం చేశాడు. ఇది శాస్త్రోక్తంగా అభినందనీయం. ఇదే సమయంలో స్తంభాలపై తన చిత్రాలు, పథకాల ప్రకటనలు పెట్టడం రాజకీయ రంగు పునుముకుంది. భక్తుల సదుపాయాలు కొన్ని చోట్ల లోపించాయి, నాణ్యత సమస్యలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. పేదల దేవుడిని ధనికుల స్థలంగా మార్చేశాడన్న విమర్శలు వచ్చాయి. ప్రారంభోత్సవాన్ని పార్టీ కార్యక్రమంగా చేశాడు, గవర్నర్‌ను అవమానించినట్లు జరిగింది. అయినా, మొత్తంగా చూస్తే సంకల్పం బలంగా ఉండటంతో పని సాఫీగా సాగింది.కేసీఆర్ యాదగిరిగుట్టపై ఫోకస్ పెట్టి, వేములవాడ, భద్రాచలం లాంటి శైవ?వైష్ణవ క్షేత్రాలను పట్టించుకోలేదు. వేములవాడకు ఏటా వంద కోట్ల చొప్పున రూ.500 కోట్లు ఇస్తానని చెప్పాడు. భద్రాచలం రాములవారి కళ్యాణినికి ముత్యాల తలంబ్రాలు తీసుకువెళ్లి మరచిపోయాడు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించింది. ఇది మంచిపరిణామం. ప్రభుత్వానికి ప్లస్ అవుతుంది. కానీ అమలులో గందరగోళం ప్రధానం. బాలాలయం కట్టకుండా భీమేశ్వరాలయంలోకి మూర్తులను మార్చడం శృంగేరి పీఠం సలహా పేరిట జరుగుతోంది. కోడె మొక్కులు ఎక్కడ చెల్లించాలని భక్తులు గందరగోళపడుతున్నారు. స్థానికులు, రాజకీయవేత్తలు అభ్యంతరాలు చెబుతున్నారు. ఈవో ఒక మాట, కమిషనర్ మరొకటి, లోకల్ నాయకులు ఇంకోటి ? ఎవరికీ స్పష్టత లేదు. ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు పెట్టి శివయ్య దర్శనం కల్పిస్తామంటున్నారు. గర్భాలయంలో శివయ్యకు పూజలు ఆగవంటున్నారు.అభివృద్ధి పేరిట రోడ్ విస్తరణకు వందకు పైగా భవనాలు కూల్చేశారు. నెలన్నర గడిచినా టెండర్లు లేవు, పనులు మొదలు కాలేదు. శిథిలాల మధ్య వ్యాపారులు తలపట్టుకుని కూర్చున్నారు. ఇది ప్రణాళిక లోపానికి నిదర్శనం.

ముందు కూల్చి, తర్వాత ఆలోచన..

ఆలయ అభివృద్ధి పట్టించుకోవాల్సిన బాధ్యత మంత్రి కొండా సురేఖది. కానీ ఆమె వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. మేడారం సమ్మక్క, సారలమ్మ భద్రకాళి గుడి సమస్యలపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో చివరకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా మంత్రి తీరుపై సీరియస్ అయ్యారు.

రేవంత్ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో అడుగు వేసింది కానీ, అమలు దిక్కుతెలియకుండా సాగుతోంది. యాదగిరిగుట్టలా స్పష్టత, శాస్త్రోక్తం పాటిస్తే భక్తులు సంతోషిస్తారు. ఇప్పుడు సరిచేసుకుంటే మంచి పేరు వస్తుంది, లేకపోతే మరిన్ని విమర్శలు, ఇబ్బందులు తప్పవు.

# రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 15, హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్దానిక సంస్దల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్దితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్దానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్దానికసంస్దల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపో?తే , చేసిందంతా వృథా అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించే?ందుకు వ్యూహా?త్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కో?ర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయా?ల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్దానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్దానిక సంస్దల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందింస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వే?షన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధా?రంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్దతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్ధించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్దానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనవే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్దానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్విహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్దానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి

# ఎన్ హెచ్ పై హ్యామ్ పద్ధతిలో రోడ్లు

హైదరాబాద్, అక్టోబరు 15, తెలంగాణ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఊపిరి నింపింది. హ్యామ్ విధానంలో పలు కొత్త జాతీయ రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మొత్తం రూ.25,661 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 431 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుల్లో కేంద్రం 40 శాతం, నిర్మాణ సంస్థలు 60 శాతం నిధులు వెచ్చించనున్నాయి.కేంద్రం దేశవ్యాప్తంగా 124 జాతీయ రహదారుల నిర్మాణాన్ని ఆమోదించింది. మొత్తం రూ.3.45 లక్షల కోట్లతో 6,376 కిలోమీటర్ల రహదారుల పనులు చేపట్టే ప్రణాళిక రూపొందించారు. వీటిలో తెలంగాణకు చెందిన ఐదు ప్రధాన మార్గాలకు చోటు దక్కింది. అర్మూర్‌జగిత్యాల, జగిత్యాల?మంచిర్యాల్ మార్గాలను నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. అలాగే జగిత్యాల?కరీంనగర్ మధ్య రహదారి విస్తరణ కూడా ఈ జాబితాలో ఉంది. హైదరాబాద్ ట్రిపుల్ ఆర్, హైదరాబాద్?పనాజీ సెక్షన్‌లోని మహబూబ్ నగర్ నుంచి రాయచూర్ వరకు ఉన్న ఎన్‌హెచ్?167 రహదారికి కూడా నిధులు కేటాయించారు.హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.15,627 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ 160 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్?161ఏఏగా నిర్ణయించారు.మహబూబ్ నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గూడెబల్లూరు వరకు 80 కిలోమీటర్ల మార్గాన్ని రూ.2,662 కోట్లతో ఫోర్ లేన్‌గా విస్తరించనున్నారు. జగిత్యాల?మంచిర్యాల్ రహదారికి రూ.2,550 కోట్లు, అర్మూర్?జగిత్యాల రహదారికి రూ.2,338 కోట్లు, జగిత్యాల?కరీంనగర్ రహదారికి రూ.2,384 కోట్ల నిధులు కేటాయించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర రవాణా వ్యవస్థలో పెద్ద మార్పు రావొచ్చు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర విస్తరించడంతో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటక రంగాలకు కూడా ఈ రహదారులు కొత్త అవకాశాలను తెరుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సాదా బైనామా ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్, అక్టోబరు 15, తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుండటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్-1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది.ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్ 2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్-6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు.కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా పోషణ మాసోత్సవం

హుజురాబాద్, అక్టోబర్ 15 హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసే వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ వివిధ వేషదారణల్లో చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులకు వ్యాసరచన, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పోషణమాసోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగుతున్నాయని అన్నారు. పిల్లలు, గర్భిణీలు, మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో 67 శాతం మంది బియ్యాన్ని మాత్రమే ఆహారంగా తీసుకుంటురాని అన్నారు. ఈ విషయాన్ని ఐసీఎంఆర్ ఇటీవల విడుదల చేసిన రిపోర్టులో పేర్కొందని అన్నారు. మినరల్స్, కొవ్వు పదార్థాల కూడా అవసరమని అన్నారు. అలాగే, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమ అనంతరం, వ్యాసరచన, ఆటల పోటీలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, ఏసీపీ వీ మాధవి, డీడబ్ల్యూవో సరస్వతి, సీడీపీఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ నారాయణ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు, డాక్టర్ మౌనిక, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మెప్మా సభ్యులు, మెడికల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

-ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

మంథని,మంథనిలో మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని రాజ గృహాలో మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వచ్చే జయంతి వరకు అబ్దుల్ కలాం విగ్రహన్ని మంథని లో పెట్టిస్తాను అని ఫోన్ ద్వారా కార్యకర్తలకు నాయకులకు తెలపటంతో బిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యకం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్,వేముల లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్.మాజీ ఎంపీటీసీ వేల్పుల గట్టయ్య,మంతెన లక్ష్మణ్,పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు,గుర్రం సదానందం, అమ్ముకుట్టి మల్లేష్,ఎస్కెబాబా, జంజర్ల మురళి మోహన్,ఇర్ఫాన్. అసిఫ్ ఖాన్,పోలు కనకరాజు, చిలుక సరయ్య,మబ్బు నాగరాజు, బోనాల నరేందర్,దాసరి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దిశా, దశ మార్చే నవంబర్ నెల

విశాఖపట్టణం, అక్టోబరు 15, నవంబర్ నెల.. ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చేలా నవంబర్ నెలలో అడుగులు పడనున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే అన్నింటికంటే ముందుగా టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అలాగే కాగ్నిజెంట్ కూడా క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే ము?ందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు.టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు.మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. కాగ్నిజెంట్ క్యాంపస్ ద్వారా సుమారుగా 8000 మందికి ఉద్యోగాలు రానున్నాయి.. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ సంస్థకు కూడా ఎకరా భూమి 99 పైసలకు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయించింది. మరోవైపు కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో రవి కుమార్ వచ్చే నవంబర్‌లోనే విశాఖపట్నం పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే ఆయన విశాఖ కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవి కాకుండా గూగుల్ డేటా సెంటర్.. రూ.లక్ష కోట్లతో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నాయి.

# నాగబాబు మౌనం దేనికి సంకేతం

విజయవాడ, అక్టోబరు 15, జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు. ఎక్స్ లోనూ పోస్టు కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం తన అన్న చిరంజీవిపై అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలే కారణమని అంటున్నారు. సహజంగా నాగబాబు తన సోదరులు ఎవరిపైనా విమర్శలు



వస్తే అసలు ఊరుకోరు. ఆయన వెంటనే కౌంటర్ ఇస్తారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఉండటంతో పాటు తాను పార్టీ ఎమ్మెల్సీగా ఉండటంతో నాగబాబు కొంత తనను తాను సంబాళించుకుని సంయమనంతో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. నిజానికి చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్ లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకు తెలిసే జరిగిందంటారు. ఆయనను సంప్రదించిన తర్వాతనే చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మీటింగ్ వారు పెట్టుకున్నారని, అయితే తాను మాత్రం పెదవి విప్పకుండా కొంత సంయమనం పాటించారని చెబుతున్నారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ మాట్లాడిన దానికి మెగాస్టార్ చిరంజీవి ఒక ప్రకటన చేసి ఊరుకున్నారు. అయితే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇప్పటికీ సోషల్ మీడియాలో నందమూరి బాల కృష్ణకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీనిని కూడా నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఎవరూ ఖండించలేదు. అసలు ఆ విషయాన్ని ఇద్దరూ ఇంతవరకూ ప్రస్తావించలేదు. గతంలో బాలకృష్ణ పై నాగబాబు చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ అంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మౌనంగా ఉన్నారని భావించినా నాగబాబు సైలెంట్ గా ఉండటానికి మాత్రం కారణం రాజకీయ కారణమేనని అంటున్నారు. అయితే మౌనంగా ఉన్నప్పటికీ తన కోపాన్ని సన్నిహితుల వద్ద నాగబాబు ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. నాగబాబు విదేశాల నుంచి వచ్చిన చిరంజీవితో భేటీ అయిన సందర్భంలోనూ ఈ ప్రస్తావన రావడంతో చిరంజీవి కూడా ఆ విషయాన్ని వదిలేయాలని సూచించడంతో నాగబాబు మౌనంగా ఉన్నారని అంటున్నారు. అయితే తన అన్న చిరంజీవిపై చేసిన వ్యాఖ్యల నుంచి ఇంకా తేరుకోలేని నాగబాబు మాత్రం ప్రస్తుతం ఏపీ రాజకీయాల విషయంలో మాత్రం పెద్దగా స్పందించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# ఆల్ ఈజ్ వెల్ కాదే...

విజయవాడ, అక్టోబరు 15, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే తాను 1995 ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. అయితే టీడీపీ కార్యకర్తలు మాత్రం మళ్లీ తమ కథ మొదటికే వచ్చిందని సోషల్ మీడియాలో బాధను వెళ్లగక్కుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమకు పదవుల విషయంలోనూ, ఇతర పనుల అంశంలోనూ అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆక్రోశిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమకు లాభం వచ్చిన వారికే అన్ని రకాలుగా ప్రయోజనాలు అందిస్తున్నారని, గత ఐదేళ్లు జెండా పట్టుకుని వైసీపీ ప్రభుత్వంలో తెగించి పోరాటం చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. . అనేక మంది తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా అక్కడ నేతలు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కానీ తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు అవసరమై సమయాన్ని ఇవ్వకపోవడంతో తాము నిజాలు వెల్లడించలేకపోతున్నామని కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ప్రాణంలా చూసుకుంటానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పార్టీ నాయకత్వం మర్చిపోయిందని కొందరు తెలుగు తమ్ముళ్లు సూటిగా పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారానే ప్రశ్నిస్తున్నారు. . ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక అంశాల విషయంలో వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ గా లేకపోవడం అందుకు నిదర్శనమని చెబుతున్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేసిన ప్రకటన విషయంలో గాని, ములకలచెరువు కల్తీ మద్యం కేసులో టీడీపీ కార్యకర్తల నుంచి పార్టీకి అండగా స్పందన లేకపోవడాన్ని గుర్తించాలంటున్నారు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గతంలో మాదిరిగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆల్ ఈజ్ వెల్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు పడతామని, గ్రౌండ్ లెవెల్ రియాలిటీని తెలుసుకోవాలనుకుంటే కార్యకర్తల మనోభిప్రాయాన్ని తెలుసుకోవాలని వారు సూచిస్తున్నారు. మరి పార్టీ నాయకత్వం క్యాడర్ గోడు పట్టించుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

విజయవాడ, అక్టోబరు 15,ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది.ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చున్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

చాట్ లీక్... కలకలం

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు.తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, “టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు” అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# ఎమ్మెల్సీలు సేఫ్...

విశాఖపట్టణం, అక్టోబరు 15, వైసీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీగా ఎన్నికయిన వారు ఇద్దరు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అయితే వీరిద్దరూ ఏ పార్టీ వైపు ఉన్నారంటే వైసీపీకి మద్దతుదారులుగానే ఉన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ వీరిపై అనర్హత వేటు పడలేదు. దీంతో వీరు సస్పెండ్ అయినా వైసీపీ నేతలుగానే శాసనమండలిలో కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా అనంతబాబులను గత వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ పదవి వరించింది. వారు పార్టీ కోసం చేసిన పనితీరును గమనించి నాడు జగన్ వీరిద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ అయితే టెక్కలి సీటు కూడా కేటాయించారు.. రంపచోడవరంలో పట్టున్న నాయకుడిగా పేరున్న అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా మారి కొన్నాళ్ల పాటు జైలులో ఉండి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే డ్రైవర్ ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేశారన్న ఆరోపణలను గతంలో టీడీపీ చేసిన విమర్శలు జనంలోకి వెళ్లాయి. ఈ ఘటన కూడా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమయిందని చెప్పాలి. అందుకే వెంటనే వైసీపీ నష్టనివారణ చర్యల్లో భాగంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే సస్పెండ్ చేసి ఇన్నేళ్లవుతున్నా పదవి మాత్రం పదిలంగానే ఉంది. దీంతో ఆయన అనధికారికంగా వైసీపీ నేతగానే చలామణి అవుతున్నారు. . ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయా? టెక్కలి నుంచి పోటీ చేసి... ఇక మరొకనేత దువ్వాడ శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ నేత, ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. దువ్వాడ జీవితంలోకి దివ్వెల మాధురి ఎంట్రీతో ఆయన ఫ్యామిలీ ట్రబుల్స్ లో ఇరుక్కున్నారు. ఈ విషయం మీడియాలో హైలెట్ కావడంతో వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను కూడా వైసీపీ సస్పెండ్ చేసింది. అయితే ఆయన కొన్నాళ్ల నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. వ్యాపారాలకు పరిమితమయ్యారు. హైదరాబాద్ లోనే ఎక్కువ సమయం ఉంటున్నారు. ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు.

# కూటమి మధ్య ఫిలిం కార్పొరేషన్ రచ్చ

అనంతపురం, అక్టోబరు 15, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల మధ్య మరో వివాదం తలెత్తినట్లు కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో మళ్లీ మెలిక పడినట్లే కనిపిస్తుంది. టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన నేత కందుల దుర్గేష్ ఉన్నారు. అందులోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమా రంగానికి చెందిన వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎవరినీ నియమించకపోవం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇది ఇద్దరి మధ్య నెలకొన్న వివాదమే కారణమని తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నామినేటెడ్ పదవిని హోల్డ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.అనుకుంటున్నట్లు మరోసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణల మధ్య విభేదాలు తలె?త్తాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పవన్ కల్యాణ్ పేరును ఎప్పుడో ఖరారు చేశారు. బహిరంగంగా కూడా చెప్పారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవుతారని ఆయన బహిరంగంగానే వెల్లడించారు. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత అది కార్యరూపం దాల్చకపోవడానికి నందమూరి బాలకృష్ణ మెలిక పెట్టడమే కారణమన్న వార్తలు పార్టీ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకంలో ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బాలకృష్ణ వ్యతిరేకించడంతో... నిర్మాత ఎ.ఎం రత్నం పేరును నందమూరి బాలకృష్ణ వ్యతిరేకించినట్లు తెలిసింది. అదే సమయంలో తాను ఒక పేరును అధినాయకత్వం ముందుంచినట్లు సమాచారం. అయితే పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీ నేత సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం జరగకపోవడం ఈ ఊహాగానాలను బలపరుస్తున్నాయి. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ కూడా ఇటీవల అసెంబ్లీలో ఫ్రస్టేషన్ కు లోనయింది అందుకేనంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో లూలూ గ్రూపు విషయంలో తన అభ్యంతరాలను పవన్ కల్యాణ్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో ఇటు పవన్ కల్యాణ్, అటు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం విషయంలో పట్టుబట్టడం వల్లనే నియామకం ఇప్పటి వరకూ జరగలేదంటున్నారు. విజయవాడ దుర్గ గుడి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవిని తన మనిషికే ఇప్పించుకోవడంలో నందమూరి బాలకృష్ణ సక్సెస్ అయ్యారు. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

# దేశంలోనే పెద్ద రైల్వేస్టేషన్..

అమరావతి, అక్టోబరు 15, చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. భారీ ప్రాజెక్టులు.. కొత్త కొత్త రంగాలు.. పరిశ్రమల, పెట్టుబడులు.. దీనికైతే కొదవ ఉండదు. విజనరీ అని అందుకే అంటారు. ముందుగానే ఆలోచించుకొని చంద్రబాబు చేస్తోన్న ఈ పనులు ఏపీ రూపురేఖలే మార్చబోతున్నాయి.ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తో ఏఐ హబ్ ను ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ ను కేంద్రం సాయంతో ఏపీలో నెలకొల్పబోతుండడంతో మన అందరికీ గర్వకారణంగా మారింది..భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం రూపుదిద్దుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలో దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే స్టేషన్ డిజైన్ అమెరికాలోని న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్, లండన్ సెయింట్ పాంక్రాస్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రాల నమూనాలో రూపొందించబడుతోంది. ఎయిర్‌పోర్ట్ తరహాలో అత్యాధునిక టెర్మినల్స్, సౌకర్యాలతో స్థాపించనున్న ఈ స్టేషన్ సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. మొత్తం 24 ప్లాట్‌ఫామ్స్, 4 టెర్మినల్స్ ఉండగా, రోజుకు దాదాపు 3 లక్షల ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే అవకాశం ఉంది.ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లు కేటాయించింది. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా 57 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైన్, అలాగే 3.2 కిలోమీటర్ల మేర కృష్ణా నదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ప్రణాళికలో ఉంది. చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో నేరుగా రైల్వే లింకులు ఏర్పాటు చేయడం ద్వారా అమరావతి దేశవ్యాప్తంగా కీలక ట్రాన్సిట్ హబ్‌గా ఎదగనుంది.వ్యాపార వృద్ధి, ఉపాధి అవకాశాలకు గణనీయమైన ఉత్సాహాన్ని అందిస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా అమరావతి నగరం దేశంలోని ఆధునిక రైల్వే నెట్‌వర్క్‌లో ఒక కీలక కేంద్రంగా రూపుదిద్దుకోనుందనే విశ్లేషణ నిపుణులది.

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"పోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్దకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ “పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు” 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!” ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!” కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!” ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




# సినిమా



## బావకు మెగా డాటర్ స్పెషల్ విషెస్!

మెగా కాంపౌండ్ నుండి వచ్చి సక్సెస్ రేట్ దక్కించుకున్న హీరోలలో మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కూడా ఒకరు. యాక్సిడెంట్ తర్వాత పునర్జన్మ పొందిన ఈయన బ్రో సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరించారు. ఆ తర్వాత వచ్చిన విరూపాక్ష సినిమాతో 100 కోట్ల క్లబ్లో చేరిన సాయి ధరంతేజ్ ఇప్పుడు సంబరాలు ఏటిగట్టు అనే సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా ఈరోజు అనగా అక్టోబర్ 15 సాయి ధరంతేజ్




పుట్టినరోజు ఈ సందర్భంగా ఈ సినిమా నుండి అసుర ఆగమన అంటూ ఒక చిన్న గ్లింప్స్ రిలీజ్ చేశారు. మరోవైపు సాయి ధరంతేజ్ పుట్టినరోజు కావడంతో ఆయనకు అభిమానులు, సెలబ్రిటీలు, కుటుంబ సభ్యులు స్పెషల్ విషెస్ తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే మెగా డాటర్ నిహారిక కూడా ఒక స్పెషల్ పోస్ట్ పంచుకుంటూ బావకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ స్టోరీస్ లో "హ్యాపీ బర్తడే బావ ..ఐ లవ్ యూ " అంటూ రెడ్ హార్ట్ సింబల్ ని కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక బావ కోసం మరదలు నిహారిక చెప్పిన ఈ స్పెషల్ విషెస్ మరింత వైరల్ గా మారిందని చెప్పవచ్చు. అంతేకాదు వీరిద్దరికీ సంబంధించిన ఒక ఫోటోని కూడా ఆమె షేర్ చేసింది. నిహారిక విషయానికి వస్తే.. హీరోయిన్ గా సక్సెస్ అవుదాం అనుకున్న ఈమెకు నిరాశే ఎదురయింది. దీంతో నిర్మాతగా మారి 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా నిర్మించి, నిర్మాతగా మంచి సక్సెస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్ బ్యానర్ పై నిహారిక నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. నిహారిక వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. చైతన్య జొన్నలగడ్డను పెద్దల కోరిక మేరకు 2020 డిసెంబర్ 9న రాజస్థాన్లోని ఉదయపూర్ ప్యాలెస్ లో వివాహం చేసుకుంది. అయితే వివాహం జరిగిన మూడు సంవత్సరాలకే అనగా 2023 జూలై 5న విడాకులు తీసుకున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో పెళ్లి చేసుకోవడంపై స్పందించిన ఈమె ఒక మంచి లైఫ్ పార్టనర్ దొరికితే మళ్ళీ ప్రేమలో పడే అవకాశం ఉందని చెప్పింది. అయితే అదే దిశగా అయితే ఆలోచించడం లేదు అని కూడా స్పష్టం చేసింది. అందులో భాగంగానే ప్రస్తుతం కెరియర్ పై ఫోకస్ పెట్టిన నిహారిక ప్రస్తుతం సినిమాలు నిర్మిస్తూ బిజీగా మారిపోయింది. సాయి ధరంతేజ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం సంబరాల ఏటిగట్టు అనే సినిమాలో హీరోగా నటిస్తున్నారు. రోహిత్ కేపీ దర్శకుడిగా.. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాలో ఐశ్వర్య లక్ష్మి, జగపతిబాబు, సాయికుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్ తో మైథాలజీ టచ్ తో రాబోతున్న ఈ యాక్షన్ డ్రామా పై ఇప్పుడు అంచనాలు భారీగానే పెరిగిపోయాయి.

## రకుల్ మూవీ ట్రైలర్.. అది మిస్ అయినట్టుందే

సాధారణ సినిమాల కంటే సీక్వెల్ సినిమాలకు ఓ అడ్వాంటేజ్ ఉంటుంది. సీక్వెల్ గా వచ్చే సినిమాకు మొదటి నుంచి మంచి హైప్, ఎగ్జైట్మెంట్ ఉంటాయి. ఆ అడ్వాంటేజ్ ను వాడుకుని కొన్ని సినిమాలు సక్సెస్ గా నిలిస్తే మరికొన్ని సినిమాలు అంచనాలను అందుకోలేకపోతాయి. ఇప్పుడలానే ఓ సీక్వెల్ లక్ ను టెస్ట్ చేసుకోబోతుంది. అదే దే దే ప్యార్ దే2. దే దే ప్యార్ దే2 ట్రైలర్ రిలీజ్ అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్, ఆర్ మాధవన్, గౌతమి కపూర్, మీజాన్ జాఫ్రి నటించిన ఈ సినిమా ట్రైలర్ తాజాగా రిలీజవగా, మేకర్స్ మరోసారి ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. తాజాగా రిలీజైన దే దే ప్యార్ దే2 సినిమా ట్రైలర్ ఆశించిన దానికంటే సాఫ్ట్ గా అనిపించింది. ట్రైలర్ చూడగానే ఊహించిన రేంజ్ లో లేదనే ఫీలింగ్ కలుగుతుంది. ట్రైలర్ కు మిక్స్డ్ రెస్పాన్స్ అలా అని ట్రైలర్ బాలేదని కాదు, ట్రైలర్ లోని కొన్ని సీన్లు




కామెడీగా అనిపించాయి. కానీ అవేవీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తించేలా లేవు. బుద్ద మిల్ గయా అనే పాట ఉన్నప్పటికీ అది కూడా పూర్తి స్థాయిలో లేదు. దీంతో ట్రైలర్ చూశాక ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ వస్తుంది. కొందరు అసలు నిజంగా ఇది సీక్వెల్ తీయాల్సిన సినిమానా అని కామెంట్స్ చేస్తుంటే మరికొందరు ట్రైలర్ ఫన్నీగా ఉందని కామెంట్ చేస్తున్నారు. మెటా రిఫరెన్స్ లు మరియు కొన్ని జోక్స్ ను ఇంకొందరు ఎంజాయ్ చేస్తే, ఓ వర్గం ఆడియన్స్ మాత్రం ట్రైలర్ లో ఎట్రాక్టివ్ గా ఉండే సాంగ్ ఏదీ లేదని అభిప్రాయ పడుతున్నారు. మొత్తానికి ట్రైలర్ చూశాక ఆడియన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నప్పటికీ, ట్రైలర్ మాత్రం పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేదనే మాటే ఎక్కువగా వినిపిస్తుంది. ట్రైలర్ ఎలా ఉన్నా సినిమా ఆకట్టుకునే అవకాశమైతే లేకపోలేదు. టీ సిరీస్, లవ్ ఫిల్మ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమా మొదటి సినిమా తరహాలో సక్సెస్ ను అందుకుంటుందా లేదా అనేది చూడాలి. కొంత కాలంగా సరైన సక్సెస్‌ల్లో లేని రకుల్ కు ఈ మూవీ అయినా సాలిడ్ కంబ్యాక్ ఇస్తుందేమో అని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## సుధీర్ బాబు 'జటాధర'.. సరైన పార్టీ సాంగ్ వచ్చేసింది!

టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఇప్పుడు జటాధర మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటి వరకు కెరీర్ లో వైవిధ్యమైన కంటెంట్ తో అనేక సినిమాలు చేసి తన నటనతో మెప్పించారు. ఇప్పుడు డివోషనల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న జటాధరతో నవంబర్ 7వ తేదీన వరల్డ్ వైడ్ గా సందడి చేయనున్నారు సుధీర్ బాబు. అయితే జటాధర మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన కంటెంట్.. సూపర్ రెస్పాన్స్ అందుకుంటోంది. ఇప్పటి వరకు వచ్చి అప్డేట్స్ అందరినీ ఆకట్టుకోగా.. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. సినిమా నుంచి వరుస అప్డేట్స్ ను విడుదల చేస్తున్నారు. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండు సాంగ్స్ రిలీజ్ చెయ్యగా.. రీసెంట్ గా



మూడో సాంగ్ అప్డేట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వేడిని పెంచండి.. ట్రెండ్ సెట్ చెయ్యి పిల్లోడాతో ఉత్సాహంగా ఉండటానికి సిద్ధంగా ఉండమని చెప్పారు. పార్టీ సాంగ్ పేరుతో మూడో సింగిల్ ప్రోమో విడుదల చేయగా.. మ్యూజిక్ లవర్స్ తోపాటు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ సాంగ్ ను తీసుకొచ్చారు. "పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్ కోసం ట్రెండ్ సెట్ చేశాం. ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా ఇప్పుడు అందుబాటులో ఉంది" అని తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేయ్ పిల్లోడా సాంగ్ వైరల్ గా మారింది. ఫుల్ జోష్ లో ఉన్న సాంగ్.. అందరినీ ఆకట్టుకుని నెట్టింట దూసుకుపోతోంది. బ్యాచిలర్ గా ఎన్నాళ్లింకా.. కిస్ కాచే పట్టరా.. చాలు ఇంకా సింగిల్ లైఫ్.. మింగిలౌదాం పదరా... అంటూ సాగుతున్న పాటలో ముద్దుగుమ్మ శ్రేయ శర్మ తన లుక్స్ తో అదరగొట్టారు. హుషారుగా ఉన్న మ్యూజిక్ కు హీట్ పుట్టించే రేంజ్ లో స్టెప్పులతో మైమరపించారు. సుధీర్ బాబు.. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్స్ లో అదిరిపోయారు. తన స్వాగ్ అండ్ స్టెప్పులతో అలరించారు. ట్రెండ్ సెట్ చేయరా పిల్లోడా సాంగ్ కు గాను శ్రీ మణి అందించిన లిరిక్స్ ను రాయిస్ ఉ జైన్ - సామ్ కంపోజ్ చేశారు. సింగర్స్ స్ఫూర్తి జితేందర్, రాజీవ్ రాజ్ తమ గాత్రంలో ప్రాణం పోశారు. ఓవరాల్ గా సాంగ్ అయితే సిల్వర్ స్క్రీన్ పై అదిరిపోయేలా ఉండనుందని అర్థమవుతోంది. మరి హిందీ, తెలుగు భాషల్లో మరికొద్ది రోజుల్లో రిలీజ్ కానున్న జటాధరలో మూడో సింగిల్ ఎలా ఉంటుందో వేచి చూడాలి.



## అసుర ఆగమనం.. గ్లింప్స్ తోనే కిక్కిచ్చిన సాయి ధరమ్ తేజ్!

మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ బ్రో సినిమా తరువాత చాలా గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. నటుడిగా ఎప్పటికప్పుడు కొత్తగా కనిపించే ప్రయత్నంలో ఉన్నట్లు అర్థమవుతుంది. విరుపాక్ష మొదటిసారి అతని మార్కెట్ ను వంద కోట్లకు చేర్చింది. ఇక నెక్స్ట్ రాబోయే సంబరాల ఏటి గట్టు మరింత కొత్తగా ఉండనున్నట్లు తెలుస్తోంది. పుట్టినరోజు సందర్భంగా పాన్ ఇండియా లాంగ్వేజెస్ లో రిలీజ్ అయిన 'సంబరాల ఏటి గట్టు' గ్లింప్స్ ఇప్పుడు టాలీవుడ్‌లో కొత్త చర్చకు దారి తీసింది.ఈ గ్లింప్స్ చూస్తుంటే, సాయి ధరమ్ తేజ్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఒక రా అండ్ ఇంటెన్స్ పాత్రలో కనిపించబోతున్నాడని స్పష్టమవుతోంది. 'అసుర ఆగమనం' పేరుతో వచ్చిన ఈ గ్లింప్స్, సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ?సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లో ఈ సినిమా ఒక కీలకమైన ప్రాజెక్ట్ కాబోతోంది. "ఒక మనిషి, ఒక భూమి, వాటిని బలంగా బంధించే రక్తం అలాగే బంధం." అనే కోట్‌తో విడుదలైన ఈ గ్లింప్స్, హీరో పాత్రకు, ఆ భూమికి, రక్త సంబంధానికి ఉన్న బలమైన బంధాన్ని సూచిస్తోంది. విజువల్స్ టెక్నికల్‌గా చాలా రిచ్‌గా కనిపిస్తున్నాయి. దర్శకుడు రోహిత్ కె.పి. ఈ సినిమాను ఒక విలేజ్ యాక్షన్ డ్రామాగా డిజైన్ చేస్తున్నప్పటికీ, అంతకుమించి అనేలా చూపించే ప్రయత్నం చేశారని అర్థమవుతోంది. ?'సంబరాల ఏటి గట్టు' గ్లింప్స్ చూస్తుంటే, సాయి ధరమ్ తేజ్ ఒక అసురుడి తరహాలో, భయంకరమైన లుక్‌లో కనిపిస్తున్నాడు. అతని కళ్లు, బాడీ లాంగ్వేజ్ చాలా ఇంటెన్స్‌గా ఉన్నాయి. అసుర ఆగమనం అంటూ ఒకే ఒక్క డైలాగ్ తో కిక్కిచ్చాడు. ఈ సినిమాలో హీరో పాత్రకు యాంగ్రీ ఎమోషన్ చాలా బలంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. సినిమాలోని కొన్ని విజువల్స్ చాలా కొత్తగా, హై క్వాలిటీతో ఉన్నాయి. ముఖ్యంగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, భయంకరమైన బ్యాక్‌డ్రాప్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ ఫిల్మ్ మాత్రమే కాదు, బలమైన ఎమోషన్ కూడా ఉన్న కథ అని అనిపిస్తోంది.?ఈ సినిమాకు ఉన్న యాక్షన్ డ్రామాతో పాటు, ఎమోషన్ గనుక బలంగా క్లిక్ అయితే, 'సంబరాల ఏటి గట్టు' లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి రిజల్ట్ అందుకునే అవకాశం ఉంటుంది. దర్శకుడు రోహిత్, ఒక డిఫరెంట్ కథాంశాన్ని ఎంచుకున్నారని, దానికి తగ్గట్టుగా సాయి ధరమ్ తేజ్‌ను ఒక రస్టిక్ మాస్ పాత్రలో చూపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ గ్లింప్స్ చూసిన తర్వాత, సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.?ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తుండటంతో, ప్రొడక్షన్ వాల్యూస్‌కు ఎక్కడా రాజీ పడలేదని అర్థమవుతోంది. ఐశ్వర్య లక్ష్మి వంటి నటి ఇందులో భాగం కావడం కూడా సినిమాపై అదనపు బలం. గ్లింప్స్ విడుదలైన తర్వాత, సాయి




ధరమ్ తేజ్ ఫ్యాన్స్ నుంచి, అలాగే సాధారణ ప్రేక్షకుల నుంచి మంచి రియాక్షన్స్ అందుతున్నాయి. మొత్తానికి, 'సంబరాల ఏటి గట్టు' ఒక మామూలు సినిమా కాదని, సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అయ్యే అవకాశం ఉందని చెప్పవచ్చు.

# 205 జాతీయ రహదారులు భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతనీ చేయాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి(విజయసారథి):205 జాతీయ రహదారులకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాతీయ రహదారులకు పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై తిరుపతి, చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 205 జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న మల్లవరం, పుత్తూరు తిరుచానూరు, తూకివాకం, గాజుల మాండ్యనీ, వడమాలపేట మండలాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ రహదారులు పి డి లు, రెవెన్యూ అధికారులతో కలిసి జాతీయ రహదారుల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పిడి చెన్నై రవీంద్రరావు, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్, తాసిల్దార్ లు, వీఆర్వోలు, జాతీయ రహదారుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎస్.టి తగ్గింపు టూరిజం రంగానికి మంచి ఊతం

## సెట్కూర్ సి ఈ ఓ డాక్టర్.వేణు గోపాల్




కర్నూలు(విజయసారథి):జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సెట్కూరు మరియు మైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లాడ్జి లు,రెస్టారెంట్ లు, ట్రావెల్స్ లలో ' సూపర్ జి యస్ టి సూపర్ సేవింగ్' పై ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా హరిత హోటల్, అతిథి లాడ్జి మరియు పిస్తా హౌస్ లలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడమైనది. సెట్కూర్ సి ఈ ఓ డాక్టర్ .వేణు గోపాల్ మాట్లాడుతూ నూతన జి యస్ టి స్లాబు ల సవరణ వల్ల జిల్లా టూరిజమ్ రంగంలో బడ్జెట్ హోటళ్లలో 12% నుండి 5%, ప్రీమియం హోటళ్లలో రూమ్ లలో 18% నుంచి 12% వరకు తగ్గింపు చేయడం జరిగినదని దీనివల్ల జిల్లాలో టూరిజం కు ఆదరణ పెరుగుతున్నదని తెలిపారు. జి.ఎస్.టి తగ్గింపు వల్ల పర్యాటక ప్రాంతాలకు, తీర్థ యాత్రలకు వెళ్లేవారికి, వినోద, సాంస్కృతిక ప్రదేశాల సందర్శకులకు, వ్యాపార పరంగా వివిధ ప్రాంతాలకు సందర్శించే వారికీ చాల డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలాజి రవి చంద్ర మాట్లాడుతూ జి.ఎస్.టి-02 సంస్కరణల లో హోటళ్లు, రెస్టారెంట్లు, ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లకు ఆదరణ పెరిగిందని, హోటళ్లు, లాడ్జిల యజమానులు ఈ తగ్గింపును బిల్లులో వినియోగదారులకు చూపించాలని తద్వారా వినియోగదారులలో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. టూరిజం ప్యాకేజీలు కూడా తగ్గాయని తద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న పుణ్య క్షేత్రాల సందర్శన కూడా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో టూరిజం మేనేజర్ వినోద్, సెట్కూరు సిబ్బంది శ్రీ శ్యామ్ కుమార్, కళా నిధీశ్ పాల్గొన్నారు.

# బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

'మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలంలో బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి మోహినుద్దీన్‌ను కోరారు. మండలంలో 3వ కేటగిరిలో వివిధ పాఠశాలలలో డీఎస్సీ 2025 వారికి ఖాళీలు చూపించకపోవడం వల్ల పాత ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లలేక పోతున్నారని అన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం వినతిపత్రం ఇచ్చారు.



# అంతర్జాతీయ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా పరిశుభ్రతపై నిబద్ధతను పునరుద్ఘాటించిన విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈవో

విశాఖపట్నం(విజయసారథి):విశాఖపట్నం జిల్లా పరిషత్ లో పరిశుభ్రమైన చేతులు ఇంకా ఎందుకు ముఖ్యం?" అనే ఇతివృత్తాన్ని నొక్కిచెబుతూ శక్తివంతమైన అవగాహన కార్యక్రమంతో అంతర్జాతీయ చేతులు కడుక్కునే దినోత్సవాన్ని నిర్వహించింది. సభను ఉద్దేశించి మాట్లాడుతూ సీఈఓ పి. నారాయణమూర్తి, చేతులు కడుక్కోవడాన్ని కేవలం ఒక ఆచారం నుండి అలవాటుగా మార్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందేశం తమ కార్యాలయం నుండి విశాఖపట్నం,అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని ప్రతి ఇంటికి, ప్రతి పాఠశాలకు, ప్రతి కార్యాలయానికి చేరేలా చూడటమే మా లక్ష్యం. ఈ ప్రాథమిక పరిశుభ్రత ప్రమాణాలపై సామూహిక నిబద్ధతతోనే మన పౌరుల ఆరోగ్యం మరియు శ్రేయస్సు ఆధారపడి ఉన్నాయి అని ఆయన అన్నారు.గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ద్వారా ఆచరణాత్మక ప్రదర్శనగ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ విశాఖపట్నము పర్యవేక్షక ఇంజనీరు ఎ.ఎస్.ఎ. రామస్వామి సరైన పద్ధతిలో చేతులు కడుక్కునే విధానంపై వివరంగా,



అంచెలంచెలుగా చేసిన స్వయంగా ప్రదర్శించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రోటోకాల్‌లను ఉపయోగిస్తూ,బృందం చేతులు కడుక్కునే ఆరు ముఖ్యమైన పద్ధతులను స్పష్టంగా చూపించింది. అరచేతుల వెనుక భాగం, వేళ్ళ మధ్య మరియు గోళ్ల కింద భాగాలతో సహా అన్ని భాగాలకు నురుగు చేరేలా కనీసం 20 సెకన్ల పాటు రుద్దడం యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎ. రామస్వామి సాంకేతిక ప్రసంగం చేస్తూ, మారుమూల ప్రాంతాల్లో కూడా చేతి పరిశుభ్రత సాధ్యమయ్యేలా తగినంత నీటి సరఫరాను మరియు పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంలో తమ విభాగం పాత్రను వివరించారు. ఈ కార్యక్రమములో ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి,కె.రాజ్ కుమార్, శ్రీ ఎం.వి.ఎ. శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి, విశాఖపట్నం,సందీప్, జిల్లా పంచాయతీ అధికారి, అనకాపల్లి ,సంఘం నాయకులు ఎస్. సత్తిబాబు, పి.వి.వి.యన్. మూర్తి మరియు ఎ. మన్మోహన్ లు, పరిశుభ్రత సందేశాన్ని ఉద్యోగులందరికీ తెలియజేయడంలో, అన్ని మండల ప్రజా పరిషత్ , గ్రామ సచివాలమంలలో చేతులు కడుక్కునే సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడటంలో తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, హాజరైన వారందరూ ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన సమాజాన్ని పెంపొందించడానికి అన్ని కీలక సమయాల్లో చేతి పరిశుభ్రతను పాటించాలని మరియు ప్రోత్సహించాలని తమ ప్రతిజ్ఞను పునరుద్ఘాటించడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలి

## పర్యాటక అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహణ

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అనంతపురం(విజయసారథి):జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న పర్యాటక ప్రదేశాలను మరింతగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని వివిధ పర్యాటక సంరక్షణ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పర్యాటక స్థలాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో పలు అంశాలపై చర్చించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి తరంతోపాటు రానున్న భవిష్యత్ తరాలకు మన దేశ సాంస్కృతిక వారసత్వమును పురాతన నిర్మాణాలు, చారిత్రక ప్రాధాన్యత విషయాల గురించి తెలుపవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా జిల్లాలో తాడిపత్రి, ఉరవకొండ , అనంతపురం, కసాపురం, గుత్తి కోట, పెన్నాహోబిలం, పేనకచర్ల వజ్రకరూరు, గూగూడు, హంపాపురం తదితర పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి స్వచ్ఛంద సేవ సంస్థలు, సమాజంలోని వ్యక్తులు, ఛారిటీ తదితర సేవ సంస్థలు ముందుకు వచ్చి ఆయా ప్రాంతాల అభివృద్ధికి తగినసహకారాలుతోడ్పాటును అందించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతేగాక సమాజంలోని ప్రతి ఒక్కరు వారసత్వ సంపదను కాపాడుకోవలసిన బాధ్యత ఉందన్నారు.




ముఖ్యంగా జిల్లాలోని పర్యటక వనరులను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు చారిత్రిక ప్రదేశాలు పుణ్యక్షేత్రాలు శిల్ప వారసత్వం ప్రకృతి అందాలు మరియు ఎక్కువ టూరిజం ప్రాజెక్టులను ఒకే సర్క్యూట్ గా అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పర్యాటక సౌకర్యాల విస్తరణ డిజిటల్ టూరిజం ప్రోత్సాహం శుభ్రత ప్రమాణాల అమలు మరియు స్థానిక కలలు కళాకారుల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతపురం నగరంలో హెరిటేజ్ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి త్వరలో అమలు చేయాలని తెలిపారు. జిల్లాలోని ట్యాంకులు చెరువులు నీటి వనరుల వద్ద బోటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు వినోదం మరియు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని పేర్కొన్నారు. అనంతపురంలో విశాల స్థలంలో ఉన్న శిల్పారామం ను అభివృద్ధి చేసి స్థానిక కళాకారుల ఉత్పత్తులను ప్రదర్శించడానికి మరియు విక్రయించడానికి ప్రత్యేక వేదికగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కోటలకు సమీప గ్రామాల నుండి సులభంగా చేరుకునే విధంగా సరైన అనుసంధానం రోడ్లు ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులకు సులభ తరంగా ఉంటుందని దీనికై ఆయా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పర్యాటక రంగంలో అన్నివిభాగాలసమన్వయంతో సమగ్ర పర్యాటక అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలనిజిల్లా పర్యటక అధికారి జయ కుమార్ బాబు ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని దర్శనీయ స్థలాలను పాఠశాల విద్యార్థులు దర్శించే విధంగా అవగాహన కల్పించి ప్రణాళిక చర్యలు రూపొందించి ప్రతిరోజు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఆయా ప్రాంతాలలో ఉన్న పర్యటక క్షేత్రాలను దర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, డ్వామా అధికారి సలీం బాషా, శిల్పారామం మేనేజర్ శివారెడ్డి, చరిత్ర ప్రొఫెసర్ సుధాకర్, ఆల్ ఇండియా రేడియో ప్రతినిధులు, ఇంటాక్ అధ్యక్షులు రామ్ కుమార్ , గుత్తి కోట పరిరక్షణ సమితి అధ్యక్షులు విజయ భాస్కర్ చౌదరి పురావస్తు శాఖ మ్యూజియం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠం హుండీ ఆదాయం ఎంతో తెలుసా?

## శ్రీ మఠం హుండీ లెక్కింపు పూర్తి

## శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కె శ్రీనివాస్ రావు,వెంకటేష్ జోషి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అక్టోబర్ సంబంధించిన హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం ఉదయం ప్రారంభించగా సాయంత్రానికి పూర్తి అయినట్టు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కె శ్రీనివాస్ రావు,వెంకటేష్ జోషి ఒక ప్రకటనలో తెలియజేశారు. హుండీ లెక్కింపు వివరాలు శ్రీ మఠం అధికారులు వెల్లడిస్తు 4,14,69,003 నగదు రూపంలో , 12,40,100 రూపాయలుచిల్లర నాణేల రూపంలో వచ్చినట్లు శ్రీ మఠం అధికారులు తెలిపారు.నగదు,నాణేల రూపంలో మొత్తం కలిపి 4,27,09,103 రూపాయలు రాగా, బంగారు 121 గ్రాములు, వెండి 859గ్రాములు వచ్చిందని తెలిపారు. లెక్కింపు పూర్తి అయిన తర్వాత నగదు చిల్లర నాణేలను స్థానిక బ్యాంకు లో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,శ్రీ మఠం ఇంజినీర్ సురేష్ కోణాపుర్, సూపర్డెంట్ పురానిక్ అనంత స్వామి, దేవాదాయ శాఖ అధికారులు, శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బంది, సేవాకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# 'రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి విభజన హామీలు నెరవేర్చాలి'




మంత్రాలయం(విజయసారథి):కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి, విభజన హామీలు నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. మంత్రాలయం అంబేద్కర్ కూడలి నుంచి రాఘవేంద్ర కూడలి వరకు 'మోదీ గో బ్యాక్' అంటూ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# విజ్ఞాన భారతి పాఠశాలలో సువర్ణ ప్రాస కార్యక్రమం




కిర్లంపూడి(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి విజ్ఞాన భారతి స్కూల్ నందు సుమారు 250 మంది చిన్నారులకు సువర్ణ ప్రాసమును ద్రవ రూపంలో ప్రతి చిన్నారికి వన్ ఎంఎల్ చొప్పున వేయడం జరిగింది. ఈ సువర్ణ ప్రాసమును ప్రతినెల పుష్యమి నక్షత్రమున పిల్లలకు వేయించాలి. ఈ సువర్ణ ప్రాసము సరస్వతి ఆకు, వసకొమ్మ, స్వచ్ఛమైన ఆవు నెయ్యి, మరియు 14 రకాల వనమూలికలతో తయారు చేయబడింది. ఈ సువర్ణ ప్రాసము వలన చిన్నారులలో జ్ఞాపకశక్తి పెరుగుదల , శారీరక మానసిక ఉల్లాసం, దృఢంగా ఉండడం , స్పష్టంగా మాట్లాడడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రబంధకారి అధ్యక్షులు తోట సర్వారాయుడు, కరస్పాండెంట్ బాదంపూడి సూర్యనారాయణ, స్కూలు ప్రిన్సిపల్ గాడిశ్రీనివాస రావు, మరియు ఉపాధ్యాయ, సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రెండు లక్షల ఉద్యోగాలు కల్పనటీడీపీ నేతలు వెల్లడి




కాకినాడ, అక్టోబర్ 15ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కలిపి మొత్తం రెండు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ గూగుల్ సంస్థను విశాఖకు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల నుండి సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ ఎంతోగానో శ్రమించారని అది నేటికి సాకారము అవుతున్నట్లు చెప్పారు. బుధవారం కాకినాడ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మలతో కలిసి ఆ పార్టీ నేతలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షా 35 కోట్లతో గూగుల్ సంస్థ విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా లక్ష మందికి పరోక్షంగాను మరో 80 వేల మందికి పరోక్షంగాను ఉపాధి లభిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ వ్యవహరించిన కక్షపూరిత పాలన వల్ల రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాకపోగా 10 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. సీఎం చంద్రబాబు తనకున్న పరిచయాలతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి సంక్షోభంలో కూడా సంక్షేమాన్ని అందిస్తున్నారని చెప్పారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టు తీసుకురావడంలో విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వానికి జ్యోతుల నవీన్ కుమార్, సానా సతీష్ బాబు, కర్రి పద్మశ్రీ, వర్మలు హర్షం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సుంకర పావని, ఎండి జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణ మోహన్, కాకరాపల్లి చలపతి, మేకా లక్ష్మణ మూర్తి, ఆళ్ల బాలకృష్ణ, దేవు వెంకన్న, తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉన్నవారికి పట్టాలు మంజూరు చేస్తాం

## మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి.బోధన్



(విజయసారథి): ప్రభాస్ ప్రభుత్వ స్థలాల్లో నివాసమున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు బుధవారం బోధన్ మున్సిపాలిటీ నందు మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బోధన్ పట్టణంలో ప్రభుత్వ స్థలాలలో నివసిస్తున్నటువంటి వారికి 194 జీవో ప్రకారం ఇళ్ల పట్టాలు ఇస్తామనిఅన్నారు. అలాగే కాలి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసి వెంటనే ఇంటి పట్టా కూడా అందివ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మండల తాసిల్దార్ విటల్, నాయకులు శరత్ రెడ్డి, పాషామొయినుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, దాము, పులి శ్రీనివాస్, నవీన్, మాజీ కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ గద్దె చోడ్ నినాదానికి భయపడి జిఎస్టి తగ్గించిన ప్రధాని మోడీ

## అనంతరత్నం మాదిగ కాంగ్రెస్ పార్టీ కోడుమూరు ఇంచార్జ్




.కోడుమూరు(విజయసారథి):దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రధాని మోడీ ఓట్ల దొంగ గద్దె దిగు అనే ఉద్యమంలో భాగంగా బుధవారం కోడుమూరు నియోజక వర్గం పరిధిలోని 40వ వార్డు ఆటోనగర్ నందు కోడుమూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అనంతరత్నం మాదిగ ఆధ్వర్యంలో ప్రజా సంతకాల సేకరణ చేయడం జరిగింది ఇందుకు ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఇన్చార్జి జె లక్ష్మి నరసింహ యాదవ్ కర్నూల్ సిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఓబిసి చైర్మన్ సాంబశివుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంద్ర నాయుడు మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి పాల్గొన్నారు ఈ సందర్భంగాజె లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ బీహార్ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ తగ్గించి ప్రజల ఓట్లను దోచుకోవాలని చూస్తున్నాడు ప్రధానమంత్రి మోడీ మీరు చేస్తున్న జిమికులను ప్రజలు గమనిస్తున్నారు ఈసారి బీహార్ రాష్ట్రంలో బిజెపి బిజెపి కి సపోర్ట్ చే సే పార్టీలను ప్రజలు మట్టికరి పించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ఎల్ఓపి నేత రాహుల్ గాంధీ మోడీ దొంగ ఓట్లతో గద్దెనెక్కినాడని ప్రజలకు సాక్షాదారాలతో సహా పార్లమెంటులో నిరూపించినాడు ఆనాటి నుండి దేశ ప్రజలు బిజెపి పార్టీని మోడీని చీకొడుతూన్నారు ప్రజాదరణ బిజెపి పార్టీకి కరువైందని తెలిసి ఈరోజు జీఎస్టీ స్వల్పంగా తగ్గించి జిమికులు చేస్తున్నాడని ప్రజలకు.తెలిసిపోయింది బిజెపి పార్టీకి మోడీకి ప్రజలు దూరమై రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నారు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసుకుని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుంటే తప్ప ఈ దేశం ఈ రాష్ట్రం బాగుపడదని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారు అని రేపు 16 తారీకున కర్నూలు జిల్లాకు ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్నారని రాయలసీమ కరువు సీమ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ ప్రజలు జిల్లాలో ఉపాధి లేక వలసలు వెళుతున్నారని ఈ వలసలు నివారించాలంటే గుండ్రేవుల వేదవతి నిర్మించి ప్రజల వలసలను నివారించే విధంగా మోడీ పై చంద్రబాబు నాయుడు పై జిల్లా ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే అండ్ ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలని లేనిపక్షంలో జిల్లా ఎమ్మెల్యేలను ఎంపీలను ప్రజలు నమ్మరని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సయ్యద్ వసి పాణ్యం 16 వార్డుల ఇన్చార్జి రజాక్ రాజశేఖర్ శివ మధు మద్దిలేటి రాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

## వైఎస్ షర్మిలకు బిజెపి నేత యామిని శర్మ హితవు

విజయవాడ,అక్టోబర్15: మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. జిఎస్టి 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్ఫర్మేషన్ అని అభివర్ణించారు. బుధవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో యామిని శర్మ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు.

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి 94వ జయంతి వేడుకలు




.మదనపల్లి(విజయసారథి):మదనపల్లి దేవత నగర్ నాలుగవ నెంబర్ రోడ్డు నందుగల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో భారతదేశ 11వ రాష్ట్రపతి మిసైల్ మాన్ ఆఫ్ ది ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఉపాధ్యాయులు, పిల్లలు ఘన నివాళులు అర్పించారు. తదుపరి డాక్టర్ జివిఎస్ బాబు మాట్లాడుతూ భారతరత్న పద్మ భూషణ్ పేపర్ బాయ్ పేరొందిన మన ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నేటి యువత నడవాలి అని కొనియాడారు. సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఒక శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా పేరుందినా చివరి క్షణంలో ఆయన చెంత నాలుగు జతల బట్టలతో పాటు 2500 పుస్తకాలు ఉన్న నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన మహోన్నతమైన వ్యక్తి అని నేటితరం యువత కూడా పుస్తకాలు చదవడం ఒక వ్యాపకంగా మార్చుకోవాలి సెల్ఫోనులకు బానిస కాకుండా ఉండాలి కష్టపడి జీవించి కలలను సాధించుకోవాలని పిల్లల్లో స్ఫూర్తి కలిగేలా మాట్లాడారు. ముత్తు ఆంగ్ల మాధ్యమ పిల్లలు వారి ఉపన్యాసాలతో పాటల ద్వారా కలాం గారికి నివాళులర్పించారు.తదుపరి శ్రీహిత హాస్పిటల్ డాక్టర్ రూపేష్ పుష్యమి నక్షత్రం సందర్భంగా చైతన్యస్ వచ్చింది సేవా సంస్థలోని చిన్నారులకు స్వర్ణామృతం అందించారు. గత మూడు నెలలుగా ప్రతినెల ఈ స్వర్ణామృతం కార్యక్రమం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు జరపడం ఈ చిన్నారుల మేధాశక్తికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ రూపేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఉపాధ్యాయ బృందం పిల్లలు మరియు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

# మదాసికురువ /మదారి కురువ కుల పత్రాలు వెంటనే జారీ చేయాలి

## ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ల దృష్టికి మదాసికురువ, మదారి కురువల సమస్య తీసుకువెళ్లండి.

## నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కోరిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న

కర్నూలు(విజయసారథి):కర్నూలు పట్టణంలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న, ఇతర నాయకులతో కలిసివినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో మదాసి మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో జరుగుతున్న జాప్యంపై దృష్టికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు- సుంకన్న మాట్లాడుతూగతంలో మా కులస్తులకు 1956 నుండి 1985 వరకు మదాసి కురువ, మదారి కురువ ఎస్సీ ఇచ్చారన్నారు. 1986 నుండి 2000 వరకు తప్పుగా కురువ బిసి అని ఇచ్చారు, 2001 నుండి 2025 ఇప్పటి వరకు కురుబ బిసి ఇచ్చి రెవెన్యూ అధికారులు కుల మార్పిడి చేస్తున్నారని, ఒకే కులానికి చెందిన వారికి మూడు రకాల కుల పత్రాలు ఇస్తున్నారని భారతదేశంలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఏ కులానికి లేదని ఆవేదన తెలియజేయడం మైనదన్నారు,మదాసికురువ, మదారి కురువ లకు కుల సర్టిఫికెట్ జారీ విషయంలో రెవెన్యూ శాఖ నుండి జరుగుతున్న జాప్యం తొలగించి, తక్షణ చర్యలు తీసుకోవలసిందికోరారు.ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలోని, పలు జిల్లాలలో మదాసి కురువ మదారి కురువ వర్గానికి చెందిన ప్రజలు చాలా కాలంగా ఎస్సీ (ఎస్సీ) కుల సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. అయితే, స్థానిక రెవెన్యూ అధికారులు ఈ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.అంతేకాక, కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా అవగాహన లోపం కారణంగా, మదాసి మదారి కురువ (ఎస్సీ) వర్గానికి చెందిన అభ్యర్థులకు ఎలాంటి విచారణ లేకుండా కురుబ ఉ కురుమ (బిసి-బి.11) కుల సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారన్నారు. దీని వలన విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలలో హక్కుగా దక్కాల్సిన ప్రయోజనాలు కోల్పోతున్నారన్నారు.అందువల్ల, మదాసి కురువ, మదారి కురువ వర్గానికి సంబంధించి సరైన కుల ధృవపత్రాల జారీకి తగిన ఆదేశాలు జారీ చేసి, అధికారులు జాప్యం లేకుండా న్యాయం చేయాలని, అదేవిధంగా, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు 16వ తేదీన కర్నూలుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కూడా నివేదించి, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భరత్ కుమార్, జయ ప్రకాష్, రాయలసీమ రవికుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ సిమెంట్ రోడ్లు క్వాలిటీకంట్రోల్ అధికారులు తనిఖీలు



కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం గ్రామంలో గత ఫిబ్రవరి నెలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామం చేపట్టిన ఆరు రోడ్లకు ఉపాధి హామీ నిధులనుండి సుమారు 20 లక్షల రూపాయల తో రోడ్ల నిర్మాణం చేపట్టారు. అప్పట్లో రోడ్ల నిర్మాణం లోనాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామానికి చెందిన జనసేన నాయకులు పుర్రె గంగ బాబు, కుంచే రాజు కాకినాడ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అయితే దీనిపై బుధవారం గ్రామంలో రంపచోడవరం సబ్ డివిజన్ క్వాలిటీ కంట్రోలర్ డిఇ ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సిసి రోడ్లను డ్రిల్లింగ్ తో సిసి కోర్ లను కటింగ్ చేసి క్వాలిటీ టెస్ట్ నిమిత్తం రాజమండ్రి ల్యాబ్ కి పంపిస్తామని రంపచోడవరం క్వాలిటీ కంట్రోలర్ డిఈ ఎం. శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ సిద్దు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది మరియు కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

# గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

## గూగుల్‌లో కొడితే జగన్ బండారం బయటకొస్తుంది

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు,అక్టోబర్15: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.



# రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి

కర్నూలు(విజయసారథి):ప్రధాని నరేంద్ర మోడీ రేపు పర్యటన సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని హామీ ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకర రావు ఆదేశాల మేరకు మన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిఎస్టి విషయంలో ఘోరంగా విఫలమయ్యారని గడిచిన 8 సంవత్సరాలు దేశ ప్రజల పైన జిఎస్టి బాధించి తరువాత జిఎస్టి తగ్గించామని రాష్ట్రానికి సంబరాలు చేసుకోవడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి 2014 లో తిరుపతి సభలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చారని బుందేల్ఖండ్ తరహాలో స్పెషల్ ప్యాకేజి ఇస్తామన్నారు. కానీ ఇవి ఏమి చేయలేదని జిఎస్టి విషయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ లో జీఎస్టీ వల్ల సామాన్య ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని ఆనాడే చెప్పాడని ఎన్డీఏ ప్రభుత్వం రాహుల్ గాంధీ ని అవహేళన చేశారు. పార్లమెంట్ లో అదేవిధంగా ఈ రోజు అదే జరిగింది మోదీ కూడా మన జిల్లాకు వస్తున్నారు రైతుల పట్ల జిల్లాలో చిన్న చూపు ఉంది మన జిల్లాలో కొన్ని ప్రాంతాలలో పొలాలు ఎడారిగా మారుతుంది. మన కర్నూలు జిల్లాలో రైతాంగం సస్యశ్యామలంగా ఉండాలంటే కొంత వరకు మనకు వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తి చేయాలని మన రైతు పండించిన పంటకు రైతులకు గిట్టు బాటు ధర రాకపోవడం బాధాకరంగా ఉంది ఆరుగాలం పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక చాలా బాధ పడ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున నిరసనలు చేయడం జరిగింది నరేంద్ర మోదీ వచ్చాక జిఎస్టి తగ్గించామని సంబరాలు చేసుకోవడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు. జిల్లాకు మంచి చేయాలనీ కాదు అదే విదంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోని హిమాచల్ ప్రదేశ్ లో అమలులో ఉన్న రైతు సంక్షేమ పథకాల ప్రకారం మామిడి పండ్ల తోటకైన రాష్ట్ర వ్యాప్తంగా మామిడి పండించే రైతుకైతే మధ్య ప్రదేశ్ లో ఏ విధంగా సిస్టమ్ ఉంది అదే విధంగా మన రాష్ట్రంలో కూడా క్రియేట్ చేస్తే చిన్న చిన్న పట్టణాలలో కూడా స్టాల్స్ పెట్టి పండ్ల వ్యాపారం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. మన జిల్లాలో ముఖ్యంగా టమోటా ఆనియన్ పంటలు ఎక్కువగా వేస్తారు కాబట్టి రైతులకు గిట్టు బాటు ధర లేనందుకు చాలా నష్ట పోతున్నారు. టమోటా గురించి మన ఏరియాలో టమోటా ఫ్యాక్టరీ పెడతామని సెంకుస్థాపన




చేసి దానిని ముందుకు తీసుకుపోవడం లేదు ఇవి త్వరగా పూర్తి చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. రైతు పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని సూర్యప్రకాశ్ రెడ్డి విమర్శించారు. అనంతరం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతకన్న మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటన వల్ల జిల్లా ప్రజలకు ఒరిగేదేమీ లేదని ముందు తిరుపతి సభలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ హామీని అమలు చేస్తానని అధికారిక జీవో అమలు చేయాలని బతుకన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com